క్లుప్తంగా

సన్మానం



ఎస్ఎస్ తాడ్వాయి: తాడ్వాయి మండల ప్రెస్‌క్లబ్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కోట రమేష్‌ను మంత్రి సీతక్క సోమవారం ఘనంగా సన్మానించారు. మేడారానికి వచ్చిన మంత్రి సీతక్కను రమేష మ ర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్కను రమేష్‌ను శాలువాతో సత్కరించి అభినందించారు. జర్నలిస్టులకు ప్రభుత్వం తరుపున ఎల్లప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చల్లగొండ శ్రీకాంత్‌రెడ్డి, తమ్మల సమ్మ య్య, చింతల దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్‌లో మహతి



ఏటూరునాగారం: హైదరాబాద్‌లోని గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి కూచిపూడి కళావైభవం పేరిట టార్గెస్ కూచిపూడి డ్యాన్స్ లెసన్ ప్రదర్శించారు. ఇందులో భాగంగా ఏటూరునాగారం మండల కేంద్రానికి సాయి బాబా ఆలయ అర్చకుడు హరిదాస్యం సుదర్శనస్వామి-పూర్ణిమ కల్యాణి దంపతుల కుమార్తె మహతి ఏకకాలంలో 3783 మంది కళాకారులు కూచిపూడి నృత్యం చేసి కళావైభవాన్ని ప్రపంచానికి చాటారు. దీంతో ఆమె పేరును గిన్నిస్‌రికార్డులోకి చేర్చనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు మహతిని గ్రామస్తులు అభినందించారు.

వైభవంగా అయ్యప్ప పడిపూజ

కాటారం: మండల కేంద్రంలోని ఆదర్శ హైస్కూల్‌లో ఆదివారం రాత్రి నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ మహోత్సవం వైభవోపేతంగా జరిగింది. గురుస్వామి పీచర రామకృష్ణరావు 25వ పడి, ఆదర్శ కరస్పాండెంట్ జనగామ కార్తీక్‌రావు 6వ పడిల సందర్భంగా గురుస్వామి శ్రీశ్రీశ్రీ చక్రవర్తుల పురుషోత్తమాచార్యులు ఆధ్వర్యంలో పడి పూజ నిర్వహించారు. పూలతో మెట్లను అలంకరించి అయ్యప్ప స్వామికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. పడిపూజ సందర్భంగా ఆదర్శ పాఠశాల ఆవరణ అయ్యప్ప నామ స్మరణతో మారుమ్రోగింది. భక్తాంజనేయ భజనా మండలి ఆధ్వర్యంలో అయ్యప్ప గీతారాధాణతో స్వాములు ఆడి పాడారు. భక్తి పరవశంతో నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్‌రావు, గురుస్వాములు బచ్చు అశోక్ గుప్త, పురోహితులు మాడుగుల నాగరాజు శర్మ, గుండు భానుప్రసాద్‌శర్మ, చీమల రాజు, బొమ్మ ప్రభాకర్‌రెడ్డి, వెంకన్న, జక్కు మొగిలి, పసుల రాంచంద్రం, అడువాల సంతోష్, వెంకటేశ్‌గౌడ్, ముస్కమల్ల సత్యనారాయణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఏఎస్పీని కలిసిన నాయకులు



చిట్యాల: మండలంలోని చల్లగరిగ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం భూపాలపల్లి ఏఎస్పీ నరేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మేరుగు సంపత్‌కుమార్, ఉపాధ్యక్షుడు తడుక కుమార్, గ్రామశాఖ అధ్యక్షుడు బండి రాజు, నాయకులు బూర సనీల్, చల్లా సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ



ములుగు రూరల్: మండలంలోని ఇంచర్ల గ్రామానికి చెందిన కొలగాని కుమారస్వామి, అచ్చులూరి రవి ఇటీవల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి మునినపల్లి కుమార్‌గౌడ్ పరామర్శించారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట మోరె రాజమౌళి, శ్రీనివాస్, మల్లేష్, రఘు, భిక్షపతి, రాజు తదితరులు ఉన్నారు.

అనుమతులు వచ్చేనా?



వాజేడు వద్ద నిలిచి పోయిన రహదారి పనులు



చెరుకూరు నుంచి ధర్మవరం వెళ్లే రహదారి

- నిలిచిన రహదారి నిర్మాణ పనులు
- అటవీ హక్కుల అనుమతుల కోసం సిఫారసు

వాజేడు: అటవీ హక్కుల అనుమతులు రహదారి విస్తరణ పనులకు అడ్డంకిగా మారాయి. మండల పరిధిలోని పేరూరు నుంచి చెరుకూరు గ్రామం వరకు సుమారు ఆరు కిలోమీటర్ల రహదారి విస్తరణకు మూడేళ్ల క్రితం నిధులు మంజూరయ్యాయి. ఆ నిధులతో రహదారి విస్తరణ పనులను మొదలు పెట్టాడు. కాని మండల పరిధిలోని ధర్మవరం నుంచి చెరుకూరు వరకు మధ్యన ఉన్న రహదారి సుమారుగా రెండు కిలో మీటర్లు రిజర్వ్ ఫారెస్టులో ఉంది. ఇక్కడ పనులను పూర్తి చేయలంటే తప్పని సరిగా అటవీ శాఖ నుంచి అనుమతులు రావాల్సి ఉంది. అది కూడా కేంద్రం నుంచి కావడంతో పనులు నిలిచి పోయాయి. ఆరు కిలో మీటర్ల రహదారి విస్తరణ పనుల్లో భాగంగా కేవలం 4 కిలో మీటర్ల మేర రహదారిని విస్తరించి మరో రెండు కిలో మీటర్ల రహదారి విస్తరణ పనులకు అటవీ హక్కుల అనుమతుల కోసం ఎదురు చూస్తున్నారు. పనులు జరిగి రెండు సంవత్సరాలు దాటినప్పటికీ ఇంత వరకు అటవీ శాఖ నుంచి ఎలాంటి అనుమతులు రాలేదు.

గుమ్మడి దొడ్డి, ఏడ్జర్లపల్లి మధ్య నడుస్తున్న పనులు

మండల పరిధిలోని గుమ్మడిదొడ్డి నుంచి ఏడ్జర్లపల్లి వరకు 12 కిలోమీటర్ల రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరయ్యాయి. ఇప్పటికే నిర్మాణ పనులను చేస్తున్నారు. కాని మండల కేంద్రం నుంచి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వరకు సుమారుగా మూడు వందల మీటర్ల మేర రహదారి విస్తరణ పనులు నిలిచి పోయాయి. ఇక్కడ కూడా రహదారి రిజర్వ్ ఫారెస్టులో ఉండటంతో కాంట్రాక్టర్ రహదారి విస్తరణ పనులను ఆపేశారు. రిజర్వ్ ఫారెస్టు లేని చోట రహదారి విస్తరణతో పాటు కల్వర్టులు, బ్రిడ్జీల పనులను చేస్తున్నారు. కేంద్ర అటవీ శాఖ నుంచి అనుమతులు వస్తేనే ఇక్కడ పనులు జరిగే అవకాశం ఉంది.

అనుమతుల కోసం సిఫారసు..

రహదారి విస్తరణ పనుల్లో రిజర్వ్ ఫారెస్టు ఉండటంతో తప్పనిసరిగా అటవీ హక్కుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ధర్మవరం నుంచి చెరుకూరు వరకు, వాజేడు నుంచి డబుల్ బెడ్రూమ్ ఇళ్ల వరకు ఉన్న రహదారి పనులను చేపట్టాడానికి అనుమతులు పక్కాగా కావాల్సి ఉంది. అనుమతులు పొందడం కోసం అధికారుల ద్వారా సిఫారసు లేఖలను పంపించారు. అనుమతులు వస్తేనే నిలిచి పోయిన రహదారి విస్తరణ పనులు జరిగే అవకాశం ఉంది. ఇంత వరకు అనుమతులు రాక పోవడంతో అవి ఎప్పుడు వస్తాయో పనులు ఎప్పుడు పూర్తి అవుతాయో తెలియని పరిస్థితి.

సమస్యలు పరిష్కరించాలని వినతి



ములుగు: మంత్రి సీతక్కకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు



మంగపేటలో..

ములుగు: ఉపాధ్యాయ, విద్యారంగ, కేజీబీవీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ఎస్టీయూ ఆధ్వర్యంలో మంత్రి సీతక్కకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏళ్ల మధుసూదన్, శిరుప సతీష్ కుమార్‌లు మాట్లాడుతూ ఇప్పటి వరకు కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, ఖాతాలో జమ కాలేదని తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన మంత్రి సీతక్క ఆర్థిక శాఖ కార్యదర్శితో మాట్లాడి విషయం తెలుసుకున్నారు. మరో రెండు రోజుల్లో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు అందిస్తామని హామీ ఇచ్చినట్లు మధుసూదన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా కార్యవర్గ సభ్యులు మంకిడి రవి, జనగం బాబురావు, సైలేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాల కోసం మంత్రికి వినతి

మంగపేట: మండలంలోని జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇప్పించాలని కోరుతూ మండలంలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా విలేకర్లు మండలంలోని కమలాపురంలో పర్యటించిన పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్కకు సోమవారం సాయంత్రం వినతిపత్రం అందజేశారు. స్పందించిన సీతక్క జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు జర్నలిస్టులు తెలిపారు. వేమ సురేష్, ఎర్రం స్వామి, నిమ్మగడ్డ శ్రీనివాస్, వడ్ల కొండ శ్రీనివాస్, అక్కినపెల్లి వెంకటేశ్వర్లు, మటం రమేష్, నరేస్, రమేష్, వెంకటాచారి తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలి

కన్నాయిగూడెం: మండల పరిధిలోని చిట్యాల, మలకపల్లి గ్రామాలను కలిపి నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని మంత్రి సీతక్కకు కాంగ్రెస్ నాయకుడు ఆలం చిరంజీవి సోమవారం వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం ఉన్న గ్రామ పంచాయతీ నుంచి ఈ రెండు గ్రామలకు సూమారు 18 కిలో మీటర్ల దూరం ఉండటంతో గ్రామాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపరాడు. ప్రజల సౌకర్యం కోసం నూతన పంచాయతీని ఏర్పాటు చేయాలని కోరారు.

ముమ్మరంగా పోలీసు తనిఖీలు



మహాముత్తారం: వాహనాన్ని తనిఖీ చేస్తున్న ఎస్సై సుధాకర్



వాజేడు: కారును సోదా చేస్తున్న పోలీసులు

మహాముత్తారం: మండలంలోని యామన్‌పల్లి, కొర్లకుంట తదితర గ్రామాల్లోని ప్రధాన రహదారుపై సోమవారం ఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం అనుమానితులను విచారించి వదిలేశారు. డ్రైవర్లు లైసెన్స్, వాహనపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. ఎస్సై వెంట సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులు ఉన్నారు.

వాజేడు: మండల పరిధిలోని 163 నంబర్ జాతీయ రహదారిపై ఎస్సై వెంకటేశ్వర రావు సివిల్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి సోమవారం రాత్రి వాహన తనిఖీలను నిర్వహించారు. మండల పరిధిలోని మండపాక గ్రామ సమీపంలో హైవేపై ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయడంతో పాటు అందులో వస్తువులను, బ్యాగులను సోదాలు చేశారు. ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే వాహనాలను నిశితంగా పరిశీలించారు.

మనుధర్మశాస్త్రం ప్రతుల దహనం



మనుధర్మశాస్త్రం ప్రతులను దహనం చేస్తున్న అంబేద్కర్ వాదులు

చిట్యాల: భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్న మనువాద మనుధర్మ శాస్త్రం ప్రతులను మండల కేంద్రంలో అంబేద్కర్ వాదులు సోమవారం దహనం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పుల్ల మల్లయ్య మట్లాడుతూ పూర్వకాలంలో బ్రహ్మణులకు అనుకూలంగా అసమానలతో నిండిన కుల వ్యవస్థను బలపరిచే విధంగా ఉన్నందున బాబా సాహెబ్ అంబేద్కర్ 1927లో మనవాద మనుధర్మ శాస్త్రం ప్రతులను దహనం చేసినట్లు తెలిపారు. ఆ మహానీయుడి ఆశయాలను పాటిస్తూ ప్రతి సంవత్సరం మనుధర్మ శాస్త్రం ప్రతులను దహనం చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ వాదులు, మేధావులు ఆ మహానీయుని ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు గుర్రపు రాజేందర్, జన్నే యుగేందర్, అల్లకొండ కుమార్, సరిగోమ్ముల రాజేందర్, పుల్యాల సురేష్ పాల్గొన్నారు.

ప్రజాపాలన బృందాల ఏర్పాటు

వాజేడు: ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రభుత్వం నిర్వహించనున్న ప్రజా పాలనకు మండలంలో బృందాలను ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ విజయ, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ శ్రీకాంత్ నాయుడుల ఆధ్వర్యంలో ఈ బృందాలు ప్రజల నుంచి ఆరు పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎంపీడీఓ విజయ కృష్ణాపురం, చీకుపల్లి, టేకులగూడెం, దూలాపురం, ధర్మవరం, అయ్యవారిపేటలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. తహసీల్దార్ శ్రీనివాస్ ఏడ్జర్లపల్లి, గుమ్మడి దొడ్డి, కొంగాల, మొరుమూరు, నాగారం, పూసూరులో ప్రజాపాలన నిర్వహించనున్నారు. ఎంపీఓ శ్రీకాంత్ నాయుడు పెద్ద గొళ్లగూడెం, చంద్రుపట్ల, పేరూరు, చింతూరు, చెరుకూరు గ్రామ పంచాయతీలో దరఖాస్తులు తీసుకోనున్నారు. 28న కృష్ణాపురం, ఏడ్జలపల్లి, చెరుకూరు, 29న చీకుపల్లి, గుమ్మడి దొడ్డి, చింతూరులో, 30న అయ్యవారిపేట, కొంగాల, పేరూరు, జనవరి 2న ధర్మవరం, మొరుమూరు, చంద్రుపట్ల, జనవరి 3న టేకుల గూడెం, నాగారం, పెద్ద గొళ్లగూడెం, జనవరి 4న దూలాపురం, పూసూరు గ్రామ పంచాయతీల్లో ప్రజా పాలన బృందాలు రానున్నాయి.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



టేకుమట్ల: ఆర్థిక సాయం ఇస్తున్న మిత్రులు



చిట్యాల మండలం వెంక్రటావుపల్లి(సీ)లో..

టేకుమట్ల: మండలంలోని ఎంపేడు గ్రామానికి చెందిన మ్యాడగాని శ్రావణ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో బాధిత కుటుంబాన్ని మృతుడి బాల్య మిత్రులతో పాటు, విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం పరామర్శించారు. శ్రావణ్ ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులఅర్పించారు. అనంతరం రూ.21వేలను ఆర్థిక సాయం అందించారు.

చిట్యాల: మండల కేంద్రంలోని వెంకట్రావుపల్లి(సీ) గ్రామానికి చెందిన తాళ్ల చంద్రయ్య (60) అనే వృద్ధుడు అనారోగ్యంతో సోమవారం మృతి చెందాడు.దీంతో బాధిత కుటుంబ సభ్యులను పద్మశాలీ వీవర్స్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ఈగ కోటేశ్వర్, కోశాధికారి సామల రాజేందర్ పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. రమేష్, రాంచంద్రయ్య, తౌటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఘనంగా రామ అక్షింతల శోభాయాత్ర

నల్లబెల్లి: మండల కేంద్రంలో రామ మందిర నిర్మాణ తీర్థ ట్రస్టు ఆధ్వర్యంలో శ్రీసీతారామచంద్రస్వామి అక్షింతలు, సీతారాముల ఉత్సహ విగ్రహాలతో సోమవారం ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పల్లకి సేవలో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడారు. ప్రజలకు సీతారామచంద్రస్వామి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. అర్చకులు, ట్రస్టు సభ్యులు ఉన్నారు.

ఘనంగా క్రిస్మస్ వేడుకలు



వెంకటాపురం(కె): దుస్తులు అందజేస్తున్న వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్



టేకుమట్ల సీఎస్ఐలో క్రిస్మస్ వేడుకలు



వెలిశాలలోని ఏసు క్రీస్తు ప్రార్థనా మందిరంలో..



మహాముత్తారం: కేక్ కట్ చేస్తున్న పాస్టర్లు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని ఆలుబాక, బోధాపురం, సూరవీడు, రామచంద్రాపురం గ్రామాలతో పాటు మండల కేంద్రలో క్రిస్మస్ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేక్ కట్‌చేసి మిఠాయిలను పంచి పెట్టుకున్నారు. మండల పరిధిలోని బోధాపురం చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్ చేతుల మీదుగా 100 మంది మహిళలకు దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంటనరి మెతడిస్టు చర్చి పాస్టర్ బాలరాజు, లాకా, ఇస్సాక్, నరేష్, కౌసల్య, దయావతి, తదితరులు ఉన్నారు.

మంగపేట: మండల వ్యాప్తంగా చర్చిల్లో క్రైస్తవులు సోమవారం క్రిస్మస్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం రాత్రి నుంచి ఆయా చర్చిల్లో పాస్టర్ల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సమాజంలో శాంతిని స్థాపించేందుకే ఏసు క్రీస్తు జన్మించినట్లు పాస్టర్లు సందేశాన్ని వినిపించారు. అనంతరం దేవుడి వ్యాఖ్యలు చెప్పగా భక్తులు వారిని అనుకరించారు. వేడుకల్లో పాస్టర్లు ఆదాం, కిన్నెర, దేవరాజు, కృపానిధి, విజయరాజు, రాజా ఇమ్మానుయేలు, శ్రీనివాస్‌పాల్, జానేష్, నాయకులు పాల్గొన్నారు.

మల్హర్: క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకోని మండల కేంద్రం తాడిచర్లతో పాటు మల్లారం, వల్లేకుంట, రుద్రారం, ఎడ్లపల్లి తదితర గ్రామాల్లోని చర్చిల్లో క్రిస్టియన్లు సోమవారం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల నాయకులు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

మహాముత్తారం: క్రిస్మస్ పండగను పురస్కరించుకొని క్రైస్తవులు మండలంలోని బోర్లగూడెం, మహాముత్తారం, దొబ్బలపాడ్, ములుగుపల్లి, నిమ్మగూడెం తదితర గ్రామాల్లో పాస్టర్లు చర్చిల వద్ద ప్రత్యేక అలంకరణ చేశారు. అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

టేకుమట్ల: మండల కేంద్రంతో పాటు, మండలంలోని పలు గ్రామాల్లోని చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. సర్పంచ్, ఎంపీటీసీలు, పాస్టర్లు పాల్గొన్నారు.

కాటారం: మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని చర్చిల్లో సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బైబిల్ చదివి ఏసుక్రీస్తు సందేశాలను వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పంతకాని సమ్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

మహదేవపూర్: మండల కేంద్రంతో పాటు బేగ్లూర్, రాపెల్లికోట గ్రామల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పాస్టర్లు జోషఫ్, ప్రకాశ్, సురేష్ భక్తులకు వార్తమానం అందించారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన క్రిస్మస్ గిఫ్ట్ ప్యాక్‌లను క్రైస్తవులకు అందజేశారు. కార్యక్రమంలో సూరారం ఎంపీటీసీ మడక తిరుమల, ప్రతాప్‌రెడ్డి, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం..

కొత్తగూడ: కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటామని మంత్రి సీతక్క కోడలు కుసుమాంజలి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన వేలుబెల్లి గ్రామస్తుడు సుంచ సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబు సభ్యులను ఓదార్చి రూ.2వేల ఆర్థిక సాయం అందజేశారు. కాలిన గాయాలతో బాధపడుతున్న రజిత విషయం తెలుసుకుని పరామర్శించి రూ.3వేల ఆర్థికసాయం అందించడంతోపాటు మంత్రితో మాట్లాడి వైద్యం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఆమె వెంట కొత్తగూడ సర్పంచ్ మల్లెల రణధీర్, నాయకులు ఉన్నారు.

నేడు మంత్రి సీతక్క పర్యటన

కొత్తగూడ: పంచాయతీరాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ సీతక్క నేడు మండలంలో పర్యటించనున్నారు. ముందుగా గుంజేడు ముసలమ్మ ఆలయంలో పూజలు చేసిన అనంతరం కొత్తపల్లి నుంచి టాయి క్రాస్ రోడ్డు వరకు పంచాయతీరాజ్ నిధులతో నిర్మించే డబుల్ రోడ్డు, గిరిజన సంక్షేమ శాఖ నిధులతో నిర్మించే గుంజేడు నుంచి చిట్యాలగడ్డ, వేలుబెల్లి నుంచి చింతగట్టు తండా, గోవిందాపురం నుంచి పొగుళ్లపల్లి వరకు నిర్మించే రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తారు. మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల ఏర్పాటు చేసిన సన్మాన సభలో పాల్గొంటారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు సమస్యలు పరిష్కరించాలని పోరాటం చేసిందో అవే పరిష్కరించాలని స్థానికులు సీతక్కను కోరనున్నారు.

వాజ్‌పేయి సేవలు మరువలేనివి



పండ్లు పంపిణీ చేస్తున్న భాస్కర్‌రెడ్డి



కేక్ కట్ చేస్తున్న బీజేపీ నాయకులు

ములుగు రూరల్: వాజ్‌పేయి దేశానికి రెండు సార్లు ప్రధాన మంత్రిగా అందించిన సేవలు మరువలేనివని బీజేపీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలో మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ములుగు ఏరియా ఆస్పత్రి రోగులకు భాస్కర్‌రెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాజ్‌పేయి హయాంలో నిరుపేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రవీంద్రాచారి, చిన్న కొండారెడ్డి, వాసుదేవరెడ్డి, పరమేశ్వర్, కిరణ్, విజయ్‌యాదవ్, రాకేష్, ప్రవీణ్, వినయ్ పాల్గొన్నారు.

రేగొండ: మండల కేంద్రంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారి వాజ్‌పేయి జయంతి వేడుకలను బీజేపీ మండల అధ్యక్షుడు దాసరి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిస్వార్థంగా, అవినీతి లేకుండా సుపరిపాలన అందించిన ఘనత వాజ్‌పేయికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు, గుడెపల్లి సర్పంచ్ లింగంపల్లి ప్రసాద్‌రావు, పోలుసాని తిరుపతి రావు, గనిరెడ్డి లింగారెడ్డి, కొడగాని రాకేష్, దాసరి అనిల్, పల్లె బోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి



మృతి చెందిన ఎద్దు

రేగొండ (కొత్తపల్లిగోరి): విద్యుత్‌షాక్‌తో ఎద్దు మృతి చెందిన ఘటన కొత్తపల్లిగోరి మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. బాధిత రైతు మరిగిద్దె బాపురావు తెలిపిన వివరాల ప్రకారం తన పంట పొలంలో ఎద్దు పొలం గట్టు మీద మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు గట్టు మీదనే ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ తగిలి షాక్ గురై మృతి చెందిందని తెలిపారు. ఎద్దు విలువ రూ.75 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.